విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, ఏప్రిల్ 2023

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో జిల్లా ఎస్పీ కే. శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని తెలిపారు. చాలా కాలం తర్వాత జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. హెలిపాడ్ నుంచి సభాస్థలి వరకు ముఖ్యమంత్రి విచ్చేసే మార్గంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా తగినంత రోప్ పార్టీలను ఏర్పాటు చేసుకొని పక్కాగా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. అదేవిధంగా పార్కింగ్, భోజన సదుపాయం ఏర్పాటు చేసిన ప్రదేశాలలో సభాస్థలి వద్ద ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు సిబ్బందిని కేటాయించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని అనంతపురం ఆర్డీవో మధుసూదన్ కు సూచించారు. అలాగే వీఐపీలు, అధికారులు, వాహనాల పాసుల జారీ విషయంలో సభాస్థలి , హెలిపాడ్ వద్ద సీటింగ్ కెపాసిటీ ననుసరించి పాసులు జారీ చేయాలన్నారు.

హెలిపాడ్ నుండి సభాస్థలి వరకు బ్యారికేడింగ్ చేయాలని ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో బీటి రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద విఐపిలు వేచి ఉండే ప్రాంతంతో పాటు కాన్వాయ్ వాహనాలలో కూడా త్రాగునీరు,స్నాక్స్ ఏర్పాటు చేసుకోవాలని హెలిపాడ్ ఇంచార్జ్ కళ్యాణ్ దుర్గం ఆర్డీవో నిశాంత్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. హెలికాప్టర్ సిబ్బందికి వాహనాలు, ఆతిథ్య ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంట్ కుమరేషన్ కు సూచించారు .హెలిపాడ్ నుంచి సభాస్థలి వేదిక వద్ద వరకు అగ్నిమాపక నియంత్రణ యంత్రాలను ఏర్పాటు చేసుకొని తగినంత సిబ్బందితో రక్షణ చర్యలు చేపట్టాలని డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డికి కలెక్టర్ సూచించారు. మంచి కండిషన్ కలిగిన వాహనాలను కాన్వాయ్‌లో ఉండేలా చూడాలని డిటిసి శివరామ ప్రసాద్ కు సూచించారు. ఎలిపాడ్ నుంచి సభాస్థలి వద్దకు ముఖ్యమంత్రి వచ్చే మార్గంలో తగినంత సిబ్బందితో శానిటేషన్ చేపట్టాలని అనంతపూర్ ఆర్డిఎంఏ వీవీఎస్ మూర్తి మరియు డిపిఓ ప్రభాకర్ రావులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. హెలికాప్టర్ క్రూ కి సంబంధించి పుట్టపర్తి డిఆర్ఓతో మాట్లాడి వారికి అక్కడ వసతి ఏర్పాట్లు చేసేలా సమన్వయం చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నకు జెసి సూచించారు.జిల్లా ఎస్పీ కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.సమావేశం పూర్తయిన తర్వాత కూడా పోలీస్ సిబ్బందిని ఉంచి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీ దేవి, జిల్లా అధికారులు,తహశీల్దారులు, పాల్గొన్నారు.

శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : అనంతపురం రేంజ్ నూతన డిఐజిగా ఆర్.ఎన్ అమ్మిరెడ్డి గురువారం స్థానిక రేంజ్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలసి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే అనంతపురం రేంజ్ యొక్క గురుతరమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు. ఈ రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కత్తి మీద సాము లాంటిది. రేంజ్ పరిధిలోని నలుగురు ఎస్పీలు, సిబ్బందిని సమన్వయం చేసు కుని ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. ప్రాధాన్యతగా... మహిళలు, మైనర్ బాలికలపై అఘాయిత్యాలు దాడులు జరుగకుండా ముందస్తు చర్యలు చేపడుతాం. నేరాలు జరిగిక త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా నిందితుల అరెస్టు మొదలు శిక్షలు పడేంత వరకు కృషి చేస్తాం. ఈ నేరాల కట్టడిలో భాగంగా...దిశయాప్ వినియోగించేలే చైతన్యం చేయడం, పెట్రోలింగ్ మరియు దే బీట్స్ పెంచడం, తదితర చర్యలకు ఉపక్రమిస్తాం. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఎంతో మంది మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో సైబర్ నేరాల కట్టడికి చర్యలు మరియు ప్రజల్లో అవగాహన తేవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తాం. రేంజ్ పరిధిలోని జిల్లాలకు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు ఆనుకుని ఉండటం వల్ల అక్రమ మద్యం, గంజాయి, తదితర మత్తు పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా గట్టి నిఘా వేస్తాం. ఈ కేసుల్లో సంబంధమున్న అందరిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రోడ్డు ప్రమాదాల కట్టడికి ఇతర ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తాం. వీటితో పాటు రేంజ్ పరిధిలో ఉన్న సిబ్బంది సంక్షేమం ముఖ్యం. ఏవేని సమస్యలు, ఇబ్బందులు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తాం.

వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు గురువారం మండలంలోని 18 రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి వ్యవసాయ శాఖ భూసార పరీక్ష, మట్టి నమూనా సేకరణ పై శిక్షణ శిబిరము మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ఆధారంగా రసాయనిక ఎరువుల వాడకం, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి మట్టి నమూనా పరీక్షలు పరీక్షలు బాగా ఉపయోగపడతాయన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. యుగంధర్ అధ్యక్షతన గురువారం శిశు మరణాల మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగిన ఐదు శిశు మరణాల మీద సమీక్ష జరిపి సంభందిత వైద్యాధికారులు తయారు చేసిన నివేదికలను పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ...క్షేత్ర స్థాయిలో గర్భ వతులలో సాధారణంగా కనిపించే రక్త హీనత, అధిక రక్త పోటు సమస్యలను త్వరగా గుర్తించి తగు సూచనలు సంభందిత వైద్యాధికారులు ఎప్పటి కప్పుడు అందించడం ద్వారా శిశు మరణాలను అరికట్టవచ్చు అన్నారు. వైద్య సిబ్బంది గర్భవతులకు,బాలింతలకు మెరుగైన సేవలు అందిస్తే జిల్లాలో శిశు మరణాలు సంభవి చవన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.దినకర్, డా. శంకర్ నారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు,డిపి హెచ్ఎన్ఓలువీరమ్మ,ఇందిర,సుబ్రమణ్యం,లక్ష్మన్న పాల్గొన్నారు.

నారాలోకేష్‌కు వీడ్కోలు పలికిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - యాడికి : యువగళం పాదయాత్ర జిల్లా దాటుతున్న సందర్భంగా నారాలోకేష్ కు గురువారం మండల టీడీపీ నాయకులు వీడ్కోలు పలికారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లా వీడి కర్నూల్ జిల్లాలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ బాబును తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి , తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి, లోకేష్ బాబును ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. సన్మాన కార్యక్రమంలో తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జెసి అస్మిత్ రెడ్డి, చవ్వా గోపాల్ రెడ్డి, యాడికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, పెద్ద పప్పురు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొర్తిరఘు నాయుడు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర - కూడేరు : కలగల్లు గ్రామంలోని ఆత్మహత్య చేసుకున్న దళిత రైతు సంజీవులు కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షలు ప్రకటించాలని సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి, జిల్లా నాయకులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఏం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండలంలోని కలగళ్ల గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన సంజీవులు అతి చిన్న వయసులోనే వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతూ ఉండేవాడు 2012 సంవత్సరంలోనే నాలుగు ఎకరాల పొలంలో సీనా చెట్లు నాటించి అందులో ఐదు, ఆరు బోర్లు వేయించి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాడన్నారు. ఇప్పటివరకు పెట్టిన పెట్టబడులు తిరిగిరాక సుమారుగా 15 లక్షల వరకు అప్పులు చేశారన్నారు. ఇతనికి ఇద్దరు కూతుర్లు ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉన్నది. సమీపంలోని గొర్రెల కాపరులు తన స్కూటర్ను గుర్తించి అందులోనే ఆధార్ కార్డు ద్వారా సమాచారం తెలుసుకొని గ్రామ సర్పంచ్‌కి ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. ఆత్మహత్య చేసుకుని నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలోని తన భార్యకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైల్వే శాఖను ప్రైవేటీకరణ చేయొద్దు

విశాలాంధ్ర - ఉరవకొండ : బిజెపి ప్రభుత్వం దేశంలో రైల్వే శాఖను ప్రైవేటీకరించడానికి దశలవారీగా ముందుకు వెళుతుందని, అలా ప్రైవేటీకరించడం వల్ల పేద మరియు మధ్య తరగతి ప్రజల నష్టపోవడమే కాకుండా రైల్వే శాఖలో పని చేసే పన్నెండు లక్షల మంది ఉద్యోగస్తుల భవితవ్యం ప్రశ్నార్థకమవుతుందని, ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోతారని, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రావు సాహెబ్ పాటిల్ దన్వే ని కలిసి ఎమ్మెల్సీ వై శివరాం రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్ ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర సహాయ మంత్రిని ఎమ్మెల్సీ కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ విజ్ఞప్తి చేశారు. గుంతకల్లు నుండి రాయదుర్గానికి ఉన్నటువంటి రైల్వే లైను దాదాపు 100 కిలోమీటర్ల దూరం కలిగి ఉందని, కాబట్టి గుంతకల్లు నుండి కళ్యాణదుర్గానికి కొత్తగా రైల్వే లైన్ వయా ఉరవకొండ బెలుగుప్ప మీదుగా ఏర్పాటు చేసినట్లయితే దాదాపు 20 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, అంతేకాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని, కాబట్టి కొత్త రైల్వే లైన్ నిర్మించడానికి సాధ్యసాధ్యు లను పరిశీలించి వెంటనే మంజూరు చేయాలని దీనిపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ యొక్క ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఓట్లు దండుకుని గద్దెనెక్కిన పాలకులు దేశాన్ని దోచుకు తినడమే అజెండాగా పని చేస్తున్నారు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : సీపీఐ, సీపీఎం జాతీయ కమిటీల పిలుపు మేరకు దేశ్‌కు బచావో అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి 30 వరకు ప్రచార భేరి యాత్ర చేపట్టినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ సంయుక్తంగా తెలిపారు. ఈమేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో ఆయా పార్టీల నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రచార భేరి యాత్రకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. వారు మీడియాతో మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం 30వరకు నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార భేరి యాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపి అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేక పోయారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, నల్ల ధనాన్ని వెలికి తీస్తామని ప్రతిఏటా 2కొట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన పాలకులు దేశాన్ని దోచుకుతినడమే అజెండాగా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు.లాభాల బాటలో నడుస్తున్న లైఫ్ ఇన్సూరెన్స్, విమానయాన, రైల్వే తదితర ప్రభుత్వరంగ సంస్థలను విక్రయించి ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. అంతేకాకుండా 8నుండి 15లక్షల ఎకరాలకు సాగునీరు,534 గామాలకు త్రాగునీరు, పరిశ్రమల నిర్వహణలో భాగంగా విశాఖకు 24టిఎంసిల నీరు అందించే రాయలసీమ, ఉత్తరాంధ్ర జీవనాడి అయిన పొలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సి ఉండగా ఆదిశగా చర్యలు చేపట్టడం లేదని ఏకరువు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వమే పొలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అనంతరం ప్రాజెక్టుకు పెట్టిన ఖర్చు చెల్లిస్తామని కేంద్రం వెల్లడించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్నిరకాల కేంద్ర సాంకేతిక నిపుణుల కమిటీలతో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి ప్రకటించిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయకుండా కర్నాటకలో అక్రమంగా అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం బీజేపీ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమన్నారు. వెంటనే అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలని, పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన అప్పటి ప్రతిపక్ష బీజేపీ నేతలు నేడు అధికారంలో ఉన్నా ఏపి ప్రయోజనాలను పెడచెవిన పెట్టారని తీవ్రంగా మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు గత రెండు సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లైనా లేదని విమర్శించారు.మూడు లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే విశాఖ ఉక్కు ఆస్తులను కేవలం 33 వేల కోట్ల రూపాయలకు మాత్రమే ప్రధాని మోదీ తన స్నేహితుడు అదానీకి విక్రయిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపన్నుల్లో రెండవ స్థానంలో ఉన్న అదానీ అమెరికా పరిశోధనా సంస్థ నివేదిక విడుదల చేసిన అనంతరం 24 వ స్థానానికి పడిపోయాడని అయినా ప్రధాని నరేంద్ర మోదీ నోరు మెదపకుండా ఉన్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా మోదీ అదానీ లాంటి దోపిడీ దారులు దేశాన్ని దోచుకుతింటున్నారని నిప్పులు చెరిగారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై జాయింట్ పార్లమెంటరి కమిటీ వేయాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసే యోచనలో ఉన్నారని బీజేపీ పై దుమ్మెత్తి పోశారు. అదే రాహుల్ గాంధీ 2019లో కర్నాటక రాష్ట్రం కోలార్‌లో మాట్లాడినప్పుడు మోదీ పేరున్న కార్పొరేట్ కంపెనీల నిర్వాహకులు లండన్ పారిపోయారని అలాంటి వారిపై విమర్శలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారని ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న బిజేపీ విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 25 పార్లమెంటు సభ్యులు ఉంటే కేంద్రం మెడలు వంచి ఎపికి ప్రత్యేక హెూదా విభజన హామీలు తీసుకువస్తానని 2019ఎన్నికల ప్రచారంలో నమ్మబలికిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం 31 మంది ఎంపిలు ఉన్నా కేంద్రాన్ని నిలదీయలేక కేసుల భయంతో ప్రధాని మోదీకి దాసోహమంటున్నాడని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో మద్యాన్ని 5 నక్షత్రాల హెూటళ్లకే పరిమితం చేస్తానని, దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ నేడు మద్యాన్ని ఏరులై పారించి నాలుగేళ్లుగా ప్రతిఏటా 25 వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. ఇసుక దోపిడీలో జగన్ ప్రభుత్వం ముందుందని ఇలాంటి అవినీతి, అరాచక పాలనలపై సీపీఎం సీపీఐ రెండూ ఉమ్మడిగా మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప ఆర్.వి నాయుడు, వెంకటనారాయణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్సన్ బాబు, శివారెడ్డి సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, కత్తి నారాయణ స్వామి, లింగమయ్య, సంతోష్ కుమార్,రాజేష్ గౌడ్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.

పుట్లూరు: పుట్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రచార బేరి వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి ఏ. రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.పెద్దిరాజు, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షు లు సి.ఓబుళపతి దేవరాజు,విజయ్‌రామాంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ, సీపీఐఎం నాయకులు గురువారం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లాప్రధానకార్యదర్శి చిన్నప్పయాదవ్, సీపీఐ మండలకార్యదర్శి తరిమెల రామాంజినేయిలు, సీపీఎం మండలకార్యదర్శి బాస్కర్ లు హాజరై ప్రసంగించారు.సీపీఐ మండల సహాయ కార్యదర్శి మధుయాదవ్, చేనేత మండల కార్యదర్శి నేసే మధు, సీపీఐ సీనియర్ నాయకులు నారప్ప, బయన్న, కోనప్ప, సీఐటీయు నాయకులు గంపన్న, అదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ : బీజేపీ మతోన్మాద పాలనపై సిపిఐ, సిపిఎం చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని సీపీఐ అనుబంధం ఆంధ్ర ప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య అన్నారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. చేతి వృత్తిదారుల సమాఖ్య గౌరవాధ్యక్షుడు బంగారు భాష, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరాజులు, నగర కార్యదర్శి అధ్యక్షుడు పాలచర్ల రవికుమార్,నాగరాజు ,ఆదినారాయణ ,వేణుగోపాల్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేలా వామపక్షాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రచార భేరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, వన్నారెడ్డి, వెంకటనారాయణ, నరేంద్ర,ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ, రాప్తాడు నియోజకవర్గం మహిళా సంఘం నాయ కురాలు శారద, చలపతి, బాషా, రాప్తాడు నియోజకవర్గ సీపీఎం నాయకులు రామాంజనేయులు శివశంకర, పోతలయ్య,పాల్గొన్నారు.

గుంతకల్లు : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది.ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని,ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపాలని దేశాన్ని కాపాడుకుందాంమని ఏప్రిల్ 14 నుంచి 30 వరకు సీపీఐ - సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరి ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సీపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు దాసరి శ్రీనివాసులు, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ కోరారు. సీపీఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్,సిఐటియు నాయకులు నాగరాజు, మారుతి,వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, మల్లయ్య, మిల్లు హమాలి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి సాగనంపాలని దేశాన్ని కాపాడుకోవాలని 14 నుంచి 30 వరకు సిపిఐ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రచార బేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీల నాయకులు విడుదల చేశారు. సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి జె. మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, ఉరవకొండ కార్యదర్శి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి, సుల్తాన్, విడపనకల్లు కార్యదర్శి రమేష్, కూడేరు కార్యదర్శి నారాయణమ్మ, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రమణ మల్లేష్, గణప మల్లికార్జున,సిపిఎం నాయకులు మధుసూదన్ నాయుడు,సీనప్ప, మహిళా సంఘం నాయకులు నాగలక్ష్మి, నూర్జహాన్ వన్నూరమ్మ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : రాయదుర్గం పట్టణంలో వినాయకసర్కిల్ నందు గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారబేరి పోస్టర్లు విడుదల చేశారు. సీపీఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. సిపిఐ నాయకులు గురుస్వామి, నర్సింహులు, తిప్పేస్వామి, నాగరాజు, అనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములను దేవాదాయ శాఖ స్వాధీనం

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలోని శ్రీ రామేశ్వర, బసవేశ్వర, ఆంజనేయ స్వామి మరియు ఓబులేశ్వర స్వామి దేవస్థాన ఆలయ భూములను గడేకల్ గ్రామానికి చెందిన పలువురు రైతులు అనుమతి లేకుండా సాగు చేసుకుంటూ దేవస్థానానికి గుత్తలు కూడా సక్రమంగా చెల్లించకుండా ఆలయానికి తీవ్రమైన నష్టానికి గురి చేయుచున్నారు. గుత్తలు చెల్లించనందు వలన దేవాలయంలో జరుగు దూప దీప నైవేద్యానికి, దేవాలయంలో జరుగు పండగులఇబ్బంది కలుగుతోంది. రైతులు పంటలు పండించు కుంటూ లబ్ది పొందుచు దేవాలయం నకు గుత్తలు చెల్లించకుండా నష్టం కలుగ చేస్తున్నారు గడేకల్ గ్రామంలో ఉన్న దేవాలయ భూములను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంలో కౌలుకు ఇవ్వబడునని. అనుమతి లేనిదే ఎవ్వరు కూడ భూములలోనికి సాగుకు ప్రవేశించి సాగుచేసుకోనరాదని తెలియచేయడమైనది. ఎవరైనా అక్రమంగా ప్రవేశించి భూములను సాగు చేసుకుంటే అలాంటి వారి పైన కేసులు నమోదు చేసి చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు ప్రకటన ద్వారా తెలిపారు.

జాతీయ సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర-రాప్తాడు: హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 15, 17 తేదీల్లో ఎనిగ్మా 2కే23 జాతీయ సాంకేతిక సదస్సును నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్ శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి గురువారం తెలిపారు. ప్రతి ఏటాలాగే ఈసారి కూడా రెండురోజులపాటు జాతీయ సాంకేతిక సదస్సు ఎనిగ్మా-2కే23 నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. కళాశాల సీఈఓ ఎం.ఆనందకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ టి. సూర్య శేఖరరెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్ఏవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్, ఎంటెక్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం : జవహర్లాల్ నెహ్రూ సాంకేతి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15 , ఆర్19) సప్లిమెంటరీ పరీక్ష పలితాలు, ఎంటెక్ మూడవ సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ , మూడవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్ పరీక్ష పలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. పరీక్ష ఫలితాలను వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు అని విద్యార్థులకు సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కనేకల్లు : కుల,మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్‌కాపు రామ చంద్రారెడ్డి అన్నారు. గురువారం కణేకల్ మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో రెండవ రోజు కూడా 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తో మామేకమై ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ సిపి కనేకల్ టౌన్ మండల కన్వీనర్ కేశవరెడ్డి, ఆలూరు చిక్కన్న, స్థానిక నాయకులులోకేష్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, సర్పంచ్,ఎంపీటీసీ,నాయకులు, ప్రజా ప్రతి నిధులు,సచివాలయ, సిబ్బంది, వాలంటీర్లు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

19న రాష్ట్ర కార్యవర్గ సమావేశాని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కూడేరు : ఈనెల 19న తిరుపతి జగజ్జీవన్ రామ్ భవనంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని కావున విహెచ్పిఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న గురువారం కూడేరులో విలేకరులతో మాట్లాడుతూ వికలాంగులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, సమస్యలను పరిష్కరించుటలో గత ప్రభుత్వాల నుంచి నేటి ప్రభుత్వాల వరకు విఫలమయ్యాయని, ఆయన ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు.

పీవీకేకే ఐటి విద్యార్థులు విజయభేరి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ట్యాప్ అకాడమీ సంస్థ గురువారం నిర్వహించిన ప్రాంగణ నియామకల్లు 12మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి,సంస్థ ప్రతినిధులు,ప్రాంగణ నియామకఅధికారి డా.భాను కిరణ్ అభినందించారు.

ప్రజా బలంతోనే యువగళం విజయవంతం

విశాలాంధ్ర-తాడిపత్రి : నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగలం పాదయాత్రను నియోజకవర్గంలోని ప్రజలు, ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్తలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి గురువారం పత్రికా ముఖంగా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ యువగలం పాదయాత్ర విజయవంతం కావడానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు ఎంతో కృషి చేశారు. 2024సంవత్సరంలో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. దాదాపు 40సంవత్సరాల నుండి రాజకీయంగా మమ్మల్ని ఆదరించిన నియోజక వర్గ ప్రజలకు తాను ఎప్పుడూ రుణపడి ఉన్నాను అన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, ఏప్రిల్ 2023

వామపక్ష పార్టీల పాదయాత్రను విజయవంతం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈనెల 14 నుంచి 30 వరకు చేసే వామపక్ష పార్టీల పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని, దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంత కాదన్నారు. ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇలాంటి హామీలు ఇచ్చి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఏపీకి ఆవు పట్టు లాంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ రాబందులకు కేంద్రం కట్టబెట్టడానికి కుట్ర పన్నుతోందన్నారు. నరేంద్ర మోడీ ఏపీకి చేస్తున్న ద్రోహాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ నిలదీయలేకపోతుందన్నారు. గంగవరం కృష్ణపట్నం అలాంటి కీలకమైన ఓడరేవులను హైడ్రో విద్యుత్ ప్రాజెక్టులను సోలార్ విద్యుత్ కోసం ఎంతో విలువైన భూములను ఆదోని లాంటి కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేసేందుకు పూనుకుంటుందన్నారు. నరేంద్ర మోడీ ఆదేశాలకు లొంగి ప్రజల మీద విద్యుత్ స్మార్ట్ మీటర్లను అధిక భారం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వైసీపీ ప్రభుత్వం నిలదీయలేకపోతుందని, వైసీపీ ప్రభుత్వానికి తీసుకోకుండా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తోందన్నారు. బిజెపి వైసిపి పాలనకు భిన్నంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం ఆదర్శవంతంగా నడుపుతోందన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతితో ఆరంభమై మే డే వరకు సాగే ప్రచార ఉద్యమానికి వామ పక్షాల నాయకులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి ,సిపిఐ నాయకులు గౌస్ లాజం, బండల వెంకటేష్, సిపిఎం పట్టణ కార్యదర్శిబ్యాల్లా అంజి, సిఐటియు పట్టణ కార్యదర్శిగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-హిందూపురం: పరిగి మండలం జయమంగలి నదిలో ఇసుకరీచ్ రద్దు చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో ఇసుక టిప్పర్ చక్రాలు వద్ద పడుకొని జయమంగలి నది బ్రిడ్జి పైన సిపిఐ నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ సహకారంతో పరిగి మండలంలోని జయ మంగలి నదిలో ఇసుక రిచ్ ఏర్పాటు చేశారన్నారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిపిఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి హిందూపూర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాల అడుగంటిపోయి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని, ప్రజా ప్రతినిధులు స్పందించకుండా, అక్రమ ఇసుక వ్యాపారస్తులకు కొమ్ముకాస్తున్నారని, పరిగి మండల ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని భవిష్యత్తులో ఇసుకను ఈమండల ప్రజలకు లేకుండా చేయటానికి ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు సహకారం ఉన్నదని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు ఇస్మాయిల్, చలపతి, మారుతీ రెడ్డి, వెంకటేష్, ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ,నరసింహులు, యేసయ్య, ముత్యాలప్పతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలు ఉండేలా చూడండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రతిరోజు మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్, ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రాలను వారు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం పరీక్ష గదులలో అన్ని సదుపాయాలు ఉన్నాయా? లేవా? ముఖ్యంగా తాగునీరు విద్యార్థులకు అందుబాటులో ఉందా? లేదా? అన్న వాటిని వారు నేరుగా పరిశీలించా రు. పరీక్షా గదులలో వెలుతురు, ఫ్యానులను కూడా వారు పరిశీలించారు. పరీక్ష గదులలో ఎవరు కూడా సెల్ఫోన్ వాడరాదని, కలెక్టర్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. అనంతరం వైద్య విభాగం కిట్లులను కూడా వారు పరిశీలించారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా సూపరిడెంట్లు తగిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. విద్యార్థుల హాజరు ఎప్పటికప్పుడు ఉన్నత కార్యాలయానికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్లు పాల్గొన్నారు.

మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేకల సంఘం నూతన మండల కమిటీ ఎంపిక చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి చలపతి, సుధాకర్ హాజరైయ్యారు. ఈ సమావేశంలో ఏఐటియుసి భవన కాలనీ సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ ఏఐటీయుసి ఆధ్వర్యంలో భవన కార్మికులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్మికులకు లేబర్ యాక్ట్ ఎంతో ఉపయోగకరమన్నారు. లేబ్రాక్ట్ ఉపయోగాలు ప్రమాద బీమా తదితర అంశాల గురించి వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 88540 మంది భవన కార్మికుల నమోదు చేసుకున్నారనట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో మన పథకాలను దారి మళ్లించి, వారి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సుధాకర్, సిపిఐ నాయకులు చలపతి, రత్నాబాయి, పాల్గొన్నారు.

టిడీపీ నాయకున్ని పరామర్శ

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మంగళవారం పాముకాటుకు గురై పుట్టపర్తి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒంటికొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రమేష్ ను గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి మరియు రామ్మూర్తి నాయుడు పరామర్శించారు. బాధిత రమేష్ ను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబులేసు, మాజీ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, తెలుగుయువత బెస్త నాగార్జున, రాజు, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని ఇనగలూరు ముత్తేపల్లి మార్గమధ్యలో గురువారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన లో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరికి తీవ్ర రక్త గాయాలైనట్లు ఎస్సై లావణ్య తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అగళి నుంచి రొల్ల వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు కరీదాశనపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బైక్ మీద వెళ్లుతున్న క రీదాసనపల్లి గ్రామానికి చెందిన బోయ మంజునాథ్ కుమారుడు బసవరాజుకు అతనితో పాటు వెనక సీట్లో కూర్చున్న క రీదాసనపల్లి గ్రామం వక్కలిగ శ్రీనివాస కుమారుడు ప్రకాష కు తీవ్ర రక్త గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం శిర ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను ఇద్దరినీ తుమకూరు ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం జరిగినచోట సమీప పొలంలో రైతులు చెత్తకు నిప్పు పెట్టడంతో రోడ్డులో ప్రయాణించే వారికి దట్టంగా పొగ కమ్ముకోవడంతో ఎదురుగా వస్తున్న బస్సు కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ లావణ్య సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు.

‘పది’ పరీక్షలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలో నందు గురువారం 10వ తరగతి పరీక్షల కేంద్రాలను నూతనంగా సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్, బాధ్యతలు చేపట్టిన అనంతరం పెనుకొండ నందు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల , శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఏ సెంటర్, మరియు బి సెంటర్ లను, తనిఖీ నిర్వహించి పిల్లల హాజరులను పిల్లలు సైన్స్ లో రాస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకుని ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తో పాటుగా సబ్ కలెక్టర్ కార్తిక్, తాహసిల్దార్ సువర్ణ, డివైఇవో రంగస్వామి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ .తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు:జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంచార్జ్ డీఈవో మీనాక్షి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 125 సెంటర్లలో 24,523 మంది సైన్స్ పరీక్ష రాయవలసి ఉండగా 289 మంది విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా పరీక్షకు గైరహాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.

పాదయాత్రలో యువ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో గురువారం నాటికి 69 వరోజులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, యువగళం పాదయాత్రలో పాల్గొని ఉమ్మడి కర్నూల్ జిల్లా డోన్ నియోజకవర్గం లోకి పాదయాత్ర ప్రవేశించగా తాడిపత్రి నియోజకవర్గ సరిహద్దుల్లో జిల్లా నాయకుల తో కలసి వీడ్కోలు పలికిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఉమ్మడి అనంతపురం జిల్లా యువ నాయకులు నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న దృశ్యాలు ఆకట్టుకున్నాయి. జేసీ అస్మిత్ రెడ్డి, పరిటాల శ్రీరామ్, సవిత, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జెసి ప్రభాకర్ రెడ్డి తో కలిసి రాజకీయ అంశాలు చర్చించి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయవలసిందిగా ప్రభాకర్ రెడ్డి తెలిపినట్లు సవిత తెలిపారు.వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో 69 వరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం లోకి పాదయాత్ర ప్రవేశించగా తాడిపత్రి నియోజకవర్గ సరిహద్దుల్లో వీడ్కోలు పలికిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి ఆయనతో పాటుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, దీపక్ రెడ్డి, జెసి దివాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి, గాంధ్ల విజయలక్ష్మి, సవిత, పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతమ్మ, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : ప్రతి సంక్షేమ పథకం లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని ఇన్చార్జ్ ఎంపీడీవో మమతా దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని గుడ్లూరు సచివాలయంలో సిబ్బందికి వాలంటీర్లకు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే ప్రతి సంక్షేమ పథకం, అర్హులైన వారికి అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సచివాలయంలో ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, కొంతమంది వాలంటీర్లు విధులకు సక్రమంగా హాజరు కాలేదన్న ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపైన తాను ఎల్లప్పుడూ సీరియస్ గా ఉంటానని, మరోసారి ఇలాంటి పొరపాటు రానివ్వకూడదని సిబ్బందికి సూచించారు. రికార్డులను పక్కాగా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఆన్లైన్లో సంక్షేమ పథకాల ప్రగతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వారు సూచించారు. సచివాలయాలు ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంగా ఉన్నాయని, అటువంటప్పుడు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు తమ విధులను బాధ్యతగా భావించి, ప్రజలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉండాలని వారు తెలిపారు. అనంతరం మమతా దేవి పట్టణంలోని జీవనజ్యోతి పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదులలో అన్ని సదుపాయాలు ఉన్నాయా? లేదా? అన్న వాటిని వారు స్పష్టంగా పరిశీలించారు. ముఖ్యంగా తాగునీటి వ్యవస్థ, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా చీఫ్ చూపెట్టెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను బాధ్యతగా నిర్వహించేలా చూడాలన్నారు.

సంక్షేమ పథకాలే ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర-గోరంట్ల: అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే మళ్లీ 2024 ఎన్నికలలో పట్టం కట్టాలని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. గోరంట్ల మండలంలోని పుట్టగుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గుంతపల్లి గ్రామంలో గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ పాల్గొని ఇంటింటికి వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికిస్తూ మిస్సిడ్ కాల్ ఇప్పించడంతోపాటు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మహిళలను కోరుతూ గడపగడప కార్యక్రమాన్ని కొనసాగించారు. సర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపీటీసీ ఓబులరెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, హౌసింగ్ ఏఈ జగదీష్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, సర్పంచులు ముసలి రెడ్డి, అశ్వర్థ రెడ్డి,చిన్న గంగప్ప, రామాంజనేయులు, సుబ్బారెడ్డి,వాసుదేవ నాయక్ సరోజానాగేనాయక్, ప్రభావతి ఆది, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే వైయస్సార్సీపి ప్రభుత్వం యొక్క లక్ష్యమని కత్తె ఆదిలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వార్డులో పర్యటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, పరిపాలన విధానంపై ప్రజల యొక్క అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని ఎర్రమంచి సచివాలయ పరిధిలో గల

గ్రామాలు కురుబవాండ్లపల్లి మరియు హరిపురం గ్రామాల యందు వైయస్ఆర్సీపీ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, డీలర్ మారుతి ,అనిత ,లింగమయ్య , అపర్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని ఉబిచెర్ల, నడిమిపల్లి, సుబ్బరాయని పల్లి, నల్లజోడువారి పల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డికి పూలమాలలు వేసి మంగళ హారతులతో మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్యలను, ప్రభుత్వ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. గృహాలు మంజూరు, మరికొన్ని సమస్యలున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఎంపిడివో శకుంతల, ఏవో భారతి, సర్పంచులు సమివుల్ల, హైటెక్ రమణ, యూసుఫ్, రమణారెడ్డి, శంకర, ఎంపిటిసిలు నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, జె. ఏ.సి కన్వీనర్ రాజప్ప, సింగల్ విండో డైరెక్టర్లు చంద్రా రెడ్డి, ఆదిమూర్తి, ఆలయ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీచైర్మన్ ఆనంద్ రెడ్డి, నాగ బయారెడ్డి, యువనాయకులు సానే హరినాథ్ రెడ్డి, బాలునాయక్, యుగందర్ రెడ్డి, నాసు నరసింహులు, యల్లారెడ్డి, రామంజీనెయులు, మాజీ సర్పంచ్ అక్బర్, మాజీ ఎంపిటిసి రమణ,తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, మని, బయారెడ్డి,సచివాలయ సిబ్బంది,వాలుంటర్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చేనేత దీక్షలకు స్పందన



విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : సత్య సాయి జిల్లా ధర్మవరంలో చేనేత కార్మికుల జీవన పరిస్థితులు అగమ్య గోచరంగా తయారు కావడంతో,ఏపీ చేనేత కార్మిక సంఘం (సీపీఐ) ప్రధాన కార్యదర్శి జింకా చలపతి ఆధ్వర్యంలో ఇటీవలే పట్టణంలోని కాయగూరల మార్కెట్లో జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో వందలాదిమంది కార్మికులతో చేనేత సమస్యలపై పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహించిన విషయం అందరికీ విదితమే. సమావేశంలో తీసుకున్న తీర్మానాల ప్రకారం 36గంటల పాటు పట్టణంలో చేనేత దీక్షలు కూడా వ్యవహరించడంతో, అధికారులు కానీ ప్రభుత్వం కానీ స్పందించకపోవడం, తదుపరి చేనేత జౌళి శాఖ కమిషనర్కు వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. దీంతో స్పందించిన కమిషనర్ ధర్మారంలోని చేనేత పరిశ్రమ యొక్క సమస్యలపై తగు నివేదికలు ఇవ్వాలన్న ఉత్తర్వుల మేరకు గురువారం పట్టణంలోని సెల్ఫీ కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం నాయకులు, పట్టణంలోని చేనేత కార్మికులతో"చేనేత కార్మికుల ఆత్మీయ సమావేశమును"చేనేత జౌళి శాఖ/ ఎన్ఫోర్స్మెంట్ తిరుపతి అధికారి - రాజారావు, సత్య సాయి జిల్లా సహాయ చేనేత అండ్ జౌళి శాఖ అధికారి రమేష్, సహాయ సంచాలకులు తిరుపతి అధికారి- అప్పాజీ ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత కార్మికుల యొక్క ఆవేదన, ఆక్రందనలతో సమస్యలను అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వం నియమించిన అధికారులు చేనేత పరిశ్రమపై ఏ మాత్రం శ్రద్ధ లేదని, పవర్లూమ్స్ వారికే వత్తాసు పలకడం ఏమిటని కార్మిక సంఘం నాయకులు కార్మికులు నిలదీశారు. అంతేకాకుండా తూతూ మంత్రంగా పట్టణంలో ఆకస్మిక దాడులు నిర్వహించడం, తదుపరి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన పుట్టగొడుగుల పట్టణంలో నేడు పవర్లూమ్స్ పుట్టుకొస్తున్నాయని ఆవేదనలను కార్మికులు వ్యక్తం చేశారు. అనంతరం ఏపీ చేనేత కార్మిక సంఘం సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక చలపతి, ఏపీ చేనేత కార్మిక సంఘం సిపిఎం రాష్ట్ర ప్రధాన అధ్యక్షులు పోలా రామాంజనేయులు చేనేత కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించడం, పరిష్కరించకపోవడం పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జింకా చలపతి, పోలా రామాంజనేయులు మాట్లాడుతూ చేనేత కార్మిక సంఘాలు కార్మికులు యొక్క సమస్యలను వినడానికి వచ్చిన అధికారులకు తొలుత ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ దేశంలోనే రెండవ స్థానంలో ఉందని, అటువంటి చేనేత పరిశ్రమలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గానీ సంబంధిత అధికారులు గానీ పట్టించుకోకపోవడం వల్లనే ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతుండడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటనారాయణ,వెంకటస్వామి,మంజునాథ్,రమణ,శ్రీధర్, విజయభాస్కర్, ఎస్హెచ్ భాష,ఆదినారాయణ,వందలాదిమంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల దాడిని ఖండించిన టిడీపీ

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని కొండం పల్లి గ్రామానికి శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులు ఇంటికి వైసీపీ నాయకులు స్టిక్కర్లు బుధవారం రాత్రి అతికిస్తుండగా మీరు ఏమి చేశారని స్టికర్ అతికిస్తున్నారు, మా ఇంటికి ఎటువంటి పథకాలు రాలేదు, వికలాంగ పెన్షన్ పెంపు పై ప్రశ్నించగా, స్టిక్కర్లు అతికించకూడదని ప్రశ్నించగా శ్రీరాములు నాయక్ కుటుంబం పై స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేశారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మని, అలాగే మా కుటుంబ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ అధైర్య పడకండి అండగా మేముంటాం అని భరోసా కల్పిస్తూ వైసిపి నాయకుల దాడిని తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటుగా మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టురూ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, సుబ్రహ్మణ్యం, త్రివేంద్ర నాయుడు, వాసు దేవ రెడ్డి, రవి, దాదు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష

విశాలాంధ్ర-మడకశిర : మడకశిర పట్టణంలోని సిఎల్ఆర్ సి భవనంలో గురువారం సాయంత్రం నియోజకవర్గంలోని ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలాల వారీగా ఉపాధి హామీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రోజు కూలీవేతనాన్ని 257 కి పెంచిందని, గ్రామస్థాయిలో కూలీలకు ఉపయోగపడే పనులు చేపట్టి కూలీల సంఖ్యను మరింతగా పెంచాలన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో క్షేత్రస్థాయిలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా పండ్లు తోటలపెంపకంపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో పండ్లు తోటలు పెంపకం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి జయసింహ, ఎంపీడీఓ సోనిబాయి, రామారావు, సిడిసిఎల్ ఆర్ సి లక్ష్మీనారాయణ, ఏపీవోలు శ్రీకాంత్ గౌడ్, భార్గవి, హెంద్రి, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభివృద్దే లక్ష్యం



విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మహిళల అభివృద్ధి ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని క్రీడా మైదానంలో ధర్మవరం మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో ఉన్న 1136 అర్హత కల సంఘాలకు గాను 10,663 సభ్యులకు మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకం కింద 8 కోట్ల 94 లక్షల రూపాయలు మహిళల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి హాజరై, ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, పట్టణ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, టి పిఆర్ఓ,సిఎంఎం, తోపాటు సి ఓ ఎస్ లు కూడా పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు నెల రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఉచిత సర్టిఫికెట్ కోర్సుగా కంప్యూటర్ శిక్షణ, కాంపిటీటివ్ ఎగ్జామ్ కు శిక్షణ ,స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రమేనని తెలిపారు. ఇందులో కంప్యూటర్ విభాగంలో ఎమ్మెస్ ఆఫీసు, ట్యాలి, జావా లాంటి కోర్సులు కాగా, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ శిక్షణలో అర్థమెటిక్, రీజనింగ్ లాంటి అంశాలతో పాటు, ఎస్ఎస్సి, గ్రూప్- వన్, టు బ్యాంకు పరీక్షలకు, పోలీస్ కానిస్టేబుల్ వంటి అర్హత పరీక్షలకు కళాశాలలో ఈ ఉచిత శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని ఇంటర్మీడియట్ పూర్తి అయిన వారితోపాటు ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కూడా వివిధ రకాల ఉద్యోగ అర్హత పరీక్షలకు కూడా శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.మార్చి నెలలో జరిగిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు ప్రజల నుండి ప్రత్యేక మద్దతు లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.అధ్యాపకులు రాబియా బేగం,చిట్టెమ్మ, షమీవుల్ల ,గోపాల్నాయక్,కిరణ్ కుమార్,భువనేశ్వరి,కే.స్వామి, పుష్పావతి,గౌతమి ,ఆనందు,రామ్మోహన్ రెడ్డి,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్ష లపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - పరిగి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహిస్తున్న భూసార పరీక్షలు మట్టి నమూనాల కార్యక్రమం క్షేత్రస్థాయిలో పర్యటించి విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. విజయభారతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో 2023 - 24 కు సంబంధించి భూసార పరీక్షలు, మట్టి సమూనాల సేకరణ తదితర కార్యక్రమాలపై రైతు భరోసా కేంద్రాలు గ్రామ వ్యవసాయ అధికారులకు గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ భారతి, ఏఈఓ లలిత, ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.